క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఎల్కతుర్తి : మండల కేంద్రానికి చెందిన కొమ్మిడి కాంతమ్మ(80) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగెళ్లపల్లి రమేష్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.5వేలు నగదు, 50కిలోల బియ్యం అందించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, నాయకులు బుగ్గ కిషన్, బక్క రవి, వార్డు సభ్యులు గొడిశాల వినయ్‌గౌడ్, చల్లా మల్లికార్జున్, చిలుముల వినోద్ కుమార్, గొడిశాల ప్రదీప్, అనీల్ పాల్గొన్నారు.

గండ్ర జ్యోతికి స్వాగతం పలికిన ప్రజలు



శాయంపేట : తిరుమల తిరుపతికి పాదయాత్రగా బయలుదేరిన జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆదివారం మండలంలోని రాజుపల్లి, గంగిరేణిగూడెం, కాట్రపల్లి మీదుగా మల్లంపల్లి వరకు పాదయాత్ర కొనసాగింది. దీంతో గ్రామస్తులు గండ్ర జ్యోతికి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, నాయకులు ఆకుతోట సమ్మిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మిక సమ్మె

వరంగల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. ఎల్‌బీనగర్‌లోని ఇఫ్టూ కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెకు ముందు ఈనెల 26వ తేదీన వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి పోచమ్మమైదాన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించాలని, జనవరి 30, 31వ తేదీల్లో యజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని, ఫిబ్రవరి 8న అన్ని కార్మిక సంఘాలతో వరంగల్‌లో సదస్సు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర వీరస్వామి, ఏఐటీయూసీ కార్యదర్శి గన్నారపు రమేష్, కార్మిక సంఘాల నాయకులు పుల్ల రమేష్, రవియాదవ్, ప్రదీప్, జగదీశ్వర్, శ్రీనివాస్, జ్ఞానోదర్, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

'ఆరె' సంఘాన్ని పటిష్టం చేయాలి



హన్మకొండ: సంఘాన్ని మరింత పటిష్టం చేయాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ అధ్యక్షతన హనుమకొండలోని సంఘం భవనంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయి నుంచి సంఘాన్ని పటిష్టం చేయాలని సూచించారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి కమిటీలను పునర్‌నిర్మాణం చేయాలని చెప్పారు. సమావేశంలో సంఘం నాయకులు జెండా రాజేష్, దిగంబర రావు, మోర్తాల చంద్‌రావు, సోమిడి అంజన్‌రావు, నాగుర్ల శంకర్‌రావు, వలిగె సాంబరావు, భలేరావు మనోహర్‌రావు, మోటె చిరంజీవి పాల్గొన్నారు.

పీడిత ప్రజల గుండెల్లో లెనిన్

ఖిలా వరంగల్: సామ్రాజ్యవాద దోపిడీ ఉన్నంత కాలం పీడిత ప్రజల గుండెల్లో లెనిన్ స్థిరంగా ఉంటారని మానవ హక్కుల వేదిక జిల్లా నేత బండి కోటేశ్వర్‌రావు అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా వరంగల్ ఫోర్ట్‌రోడ్డు జన్మభూమి జంక్షన్‌లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నేత బాలరాజు ఆధ్వర్యంలో లెనిన్ వర్ధంతి సభ ఆదివారం జరిగింది. లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ రష్యాలో పెట్టుబడిదారి దోపిడీకి వ్యతిరేకంగా లెనిన్ పోరాటం చేశారని అన్నారు.

నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

శాయంపేట : అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా జిల్లాలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఇందుకోసం ఆలయ కమిటీలు, అర్చకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరిస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి హోయం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి తెలిపారు. అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 8 గంటలకు బైక్‌ర్యాలీ, 9గంటలకు స్వామివారికి అభిషేకం, 10 గంటలకు హోమం, 10.30 గంటలకు అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం లైవ్ అనంతరం మహాఅన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారి శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు ఇళ్లను శుభ్రం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఎలాంటి మాంస విక్రయాలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు, గ్రామస్తులు గిద్దమారి సురేష్, కానుగుల నాగరాజు, పల్లం ఆనంద్, శ్రీరామోజు అశోక్ పాల్గొన్నారు.

కమలాపూర్ : అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నేడు కమలాపూర్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద రామ భక్తుల ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అయోధ్య రామ తీర్థ క్షేత్రట్రస్టు కమిటీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు స్థానిక బస్టాండ్ మీదుగా సబ్‌స్టేషన్ నుంచి రామాలయం వరకు శ్రీరామ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 11 గంటలకు కోటిరామజపం, 12.15 గంటలకు ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారం వీక్షణ, అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ, మధ్యాహ్నం 1గంటకు మహాఅన్నదానం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తదితరులు పేర్కొన్నారు.



శాయంపేట : సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి



పరకాల : కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులు, సభ్యులు



శోభాయాత్ర నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

పరకాల : అయోధ్యలో 500 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న శ్రీరాముడి దేవాలయ పునఃనిర్మాణం పూర్తి అయ్యి బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన జరగడం ప్రతీ ఇంటిలో పండుగ వాతావరణం నెలకొననుందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. శ్రీరామ జన్మభూమితీర్థట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిసత్సంగ్ మందిర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి కాషాయ జెండాలు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని ప్రధాన రహదారులకి రువైపుల రాముల వారి ఫ్లెక్సీలతో పాటు కాషాయ జెండాలతో అలంకరించారు. శ్రీకుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో, మార్కెట్ రోడ్డులోని వ్యాపారస్తులు మహా అన్నదానం చేపట్టనున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, డాక్టర్ సంతోష్‌కుమార్, గురుప్రసాద్, మేఘనాథ్, కౌన్సిలర్ పూర్ణచారి, జిల్లా కార్యదర్శి రామన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ భిక్షపతి పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తాం

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

గీసుకొండ : రాష్ట్రంలోని తమ ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించి వారు ఉపాధి పొందేలా కృషి చేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొనాయమాకుల రైతు వేదికలో జిల్లా కుమ్మరి సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తన నియోజకవర్గంలో కుల వృత్తుల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు.

అక్కడ మంత్రి.. ఇక్కడ ఎమ్మెల్యే పూజలు

ఇది ఇలా ఉండగా రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కుటుంబ సమేతంగా తమ ఆరాధ్య దైవం కోటమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అదే సమయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి మండలంలోని ఇలవేల్పు కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. రాష్ట్ర ప్రజలపై అనుగ్రహం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ అనీస్‌సిద్దిఖీ

న్యూశాయంపేట: తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోలీస్ కేసులు నమోదుకాని ఉద్యమకారులను అప్పటి పోలీస్ నిఘా వర్గాల రికార్డులను ఆధారంగా గుర్తించాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వరంగల్ శాంతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ అనీస్‌సిద్దిఖీ కోరారు. హనుమకొండ ములుగురోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో ఉద్యమకారుల హనుమకొండ పట్టణ జేఏసీ కన్వీనర్ జీకే.స్వామి అధ్యక్షతన ఆదివారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో కళాకారుడు బుల్లెట్ వెంకన్న మాట్లాడుతూ ఉద్యమంలో ఆటపాటలు, ధూమ్‌ధాంలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసిన కళాకారులకు గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని వాపోయారు. జేఏసీ కన్వీనర్ స్వామి మాట్లాడుతూ ఈనెల 27న ఎంసీసీ సెంటర్‌లో నగరంలోని ఉద్యమకారుల సమాలోచన సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో డాక్టర్ రాజీమహ్మద్, సోమరాంమూర్తి, నలిగింటి చంద్రమౌళి, కేడల ప్రసాద్, శరత్, మోతీసింగ్, రహీమున్నీసాబేగం, సాంబయ్య, అబ్దుల్ హఫీజ్, ప్రభాకర్, ఎం.ఏ.కలీం, సిరాజ్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేను డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్, అధ్యాపకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ మాట్లాడుతూ గతంలో మాధవరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కళాశాల న్యాక్ గుర్తింపు కోసం సహాయ సహకారాలు అందించారన్నారు. 2022లో కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు సాధించిందని, 2023–24విద్యా సంవత్సరం నుంచి 2032–33 వరకు పదేళ్ల పాటు స్వయం ప్రతిపత్తి(అటానమస్) హోదా సాధించిందని తెలిపారు. ఎమ్మెల్యే కళాశాల సాధించిన విజయాలను ప్రశంసిస్తూ ప్రిన్సిపాల్‌ను అభినందించారు. కళాశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడు ముందుంటానని, కళాశాలలో కావాల్సిన సదుపాయాలు ఏర్పర్చడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రిన్సిపాల్ నవీన్, అధ్యాపకులు

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

రాష్ట్రంలో ప్రజలు ఆయురారోగ్యంగా సుఖ సంపదలతో ఉండాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరెడ్డి కొత్తగూడలోని గుంజేడు ముసలమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని వేళలా సేవలందించే విధంగా గుంజేడు ముసలమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం ఆలయ ఈఓ, ప్రధాన పూజారి ఎమ్మెల్యేకు అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించారు.

గురుధామంలో సీతారాముల కల్యాణం



వరంగల్: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని ములుగురోడ్డు సమీపంలోని గురుధామంలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం నిర్వహించారు. నగరంలోని 1,100 జంటలు పాల్గొనగా, ట్రస్ట్ నుంచి వారికి పూజాద్రవ్యాలు, ఇతర సామగ్రిని ఉచితంగా సమకూర్చారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచందర్ మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం నిర్వహించినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, కార్యక్రమంలో ట్రస్టీలు బండారు సాయినారాయణ, సోమ రామయ్య, గందె ఉమాశంకర్, మాదారం సదాశివుడు, రేపాల రామచందర్, పబ్బతి నరేష్, తదితరులు ఉన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి

కాజీపేట: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణంలో అభివృద్ధి చేపట్టనున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కాజీపేట 62వ డివిజన్ రహమత్‌నగర్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, నాయకులు సుంచు అశోక్, ఎండీ.అంకూస్, మెరుగు రాజయ్య, బంక సరళ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కాజీపేట 61వ డివిజన్ బాబుక్యాంపు కాలనీకి చెందిన పెండ్యాల మౌనికకు రూ.2.50లక్షల ఎల్‌ఓసీ కాపీని ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు రమేష్, సాగరిక, రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాజీపేట 47వ డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.



కాజీపేట: పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఇక బీఆర్ఎస్ కారు షెడ్‌కే పరిమితం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: ఇక కారు షెడ్కే పరిమితమవుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆరోపించారు. వంగపహాడ్ పీఏసీఎస్ చైర్మన్ మెర్గు రాజేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రాజు, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేడిపల్లి మధన్‌గౌడ్ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. సుబేదారిలోని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీని కార్యకర్తలు బలోపేతం చేయాలని, అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలని సూచించారు. రెండవ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అలరించిన వేషధారణ పోటీలు



వరంగల్: అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా నగరంలోని సుశీల్ గార్డెన్స్‌లో మురుగన్ యాడ్స్ ఆధ్వర్యంలో బాలబాలికలకు ఆదివారం వేషధారణ పోటీలు నిర్వహించారు. రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమాన్ వేషధారణలో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆల్ ఇండియా (ఐవీఎఫ్ఐ) ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు, కార్పొరేటర్ గందె కల్పన, కార్యక్రమ నిర్వాహకుడు బొద్దు రవీంద్రనాథ్, ఐవీఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుల్లూరు మధు, గుముడవెల్లి సురేష్, పి.సత్యనారాయణ, వరంగల్ రామలింగేశ్వర స్వామి, మాజీ ధర్మకర్త గంగిశెట్టి హరినాథ్, అనిల్, అవినాష్ పాల్గొన్నారు.

ఓటరు నమోదు సక్రమంగా నిర్వహించాలి

● పరకాల ఆర్డీఓ శ్రీనివాస్

దామెర : ఓటరు నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని పరకాల ఆర్డీఓ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ 2024 జనవరి 1వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని వెల్లడించారు. ఆయన వెంట తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఆర్ఐ సంపత్, బీఎల్‌ఓలు ఉన్నారు.



తహసీల్దార్‌ను వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 2023–24బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలాగే విద్యార్థినీ, విద్యార్థులు అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువు చెప్పిన గురువులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. విద్యార్థులంతా కలిసి సంపక్తి భోజనం చేశారు. ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేసి గ్రూప్ ఫోటోలు దిగి ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీధికుక్క దాడిలో బాలుడికి గాయాలు

దామెర : వీధికుక్క దాడి చేసి బాలుడుని తీవ్రంగా గాయపరిచింది. ఈ సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. బాలుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబాల అనిరుధ్ పాఠశాలకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం సమీపంలోని కిరాణా దుకాణంలో తినుబండారాలు తీసుకొని వస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న వీధికుక్క ఒక్కసారిగా బాలుడిపై దాడి చేసింది. దీంతో అక్కడే ఉన్న పలువురు గమనించి కుక్కను తరిమివేయడంతో బాలున్ని వదిలి వెళ్లింది. ఈ దాడిలో బాలుని తల, నుదురుపై గాయాలయ్యాయి. గ్రామంలో వీధికుక్కల బెడద అధికంగా ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.



గాయపడిన అనిరుధ్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలి

వేలేరు : గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలని మండల ఇన్‌చార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్లికుదుర్ల గ్రామ కాంగ్రెస్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా తెల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, ప్రధానకార్యదర్శిగా కత్తి సుధాకర్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా నార్లగిరి స్వాతి, ప్రధాన కార్యదర్శిగా కుంట స్వరూప, యూత్ అధ్యక్షుడిగా మోడెం శశికుమార్, ప్రధానకార్యదర్శిగా తెల రజనికాంత్, బీసీ, ఎస్సీ, మైనారిటీసెల్ అధ్యక్షులుగా ప్రవీణ్, అంజయ్య, షకుర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ రెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రవీణ్, సాగర్, లింగం, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతక కమిటీ సభ్యులు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఎల్కతుర్తి : మండల కేంద్రానికి చెందిన కొమ్మిడి కాంతమ్మ(80) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగెళ్లపల్లి రమేష్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. అనంతరం రూ.5వేలు నగదు, 50కిలోల బియ్యం అందించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, నాయకులు బుగ్గ కిషన్, బక్క రవి, వార్డు సభ్యులు గొడిశాల వినయ్‌గౌడ్, చల్లా మల్లికార్జున్, చిలుముల వినోద్‌కుమార్, గొడిశాల ప్రదీప్, కడారి అనీల్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



శాయంపేట : పరామర్శిస్తున్న ధర్మారెడ్డి

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన వైద్యుల రాజిరెడ్డి ఇటీవల మృతి చెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఎన్నిక

వేలేరు : మండలంలోని పీచరలో గల సమ్మక్క–సారలమ్మ జాతర కమిటీని ఆదివారం సర్పంచ్ మ్యాక రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జాతర కమిటీ చైర్మన్‌గా కొయ్యడ మహేందర్, వైస్ చైర్మన్‌గా శివరాత్రి రవీందర్, వివిధ కులాలకు చెందిన ఇద్దరిని డైరక్టర్లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జల్తారు సంపత్, ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి, చిలుకలగుట్ట చైర్మన్ ఈడబోయిన సారయ్య, గట్టమ్మ చైర్మన్ యాదయ్యతో పాటు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ రవీందర్